Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, అక్టోబరు 29, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఏడాది పాటు చాట్‌జీపీటీ గో ఫ్రీ!

న్యూఢిల్లీ: శామ్ ఆల్ట్‌మన్ నేతృత్వంలోని 'ఓపెన్ ఏఐ' కంపెనీ భారతీయ వినియోగదారుల కోసం భారీ ఆఫర్‌ను ప్రకటించింది. నవంబర్ 4 నుంచి ప్రారంభమయ్యే పరిమిత కాల ప్రమోషనల్ పీరియడ్‌లో రిజిష్టర్ చేసుకున్న వారికి 'చాట్‌జీపీటీ గో' సబ్‌స్క్రిప్షన్‌ను ఒక సంవత్సరంపాటు ఉచితంగా అందించబోతున్నట్టు వెల్లడించింది. భారత్‌లో తొలిసారిగా 'దేవ్‌డే' అనే ఈవెంట్‌ను ఓపెన్ ఏఐ బెంగళూరులో నిర్వహించనున్న నేపథ్యంలో కంపెనీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తున్నది. ఈ ఆఫర్ కొత్త యూజర్లకు, ఇప్పటికే చాట్‌జీపీటీ గో సబ్‌స్క్రైబర్లకు కూడా అందుబాటులో ఉంటుంది. ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ఏడాది ఉచిత సేవలు లభిస్తాయి.

# పెంచిన టికెట్ల రేట్లలో 20% కార్మికులకే!

అలా ఇస్తేనే సినిమా టికెట్ల రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం

వెల్ఫేర్ ఫండ్ పెట్టండి.. ప్రభుత్వం తరపున రూ.10 కోట్లిస్తాం

సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల

హాలీవుడ్ సినిమాలకు కూడా హైదరాబాద్ వేదికవ్వాలి

తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు చోటు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన.. సీఎంకు సినీ కార్మికుల సన్మానం



హైదరాబాద్: సినిమాల విడుదల సమయంలో టికెట్ల రేట్లు పెంచాలంటే.. ఇకపై పెంచిన టికెట్ రేట్ల ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం సినీ కార్మికులకు ఇవ్వాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సినీ కార్మికుల వెల్ఫేర్‌ఫండ్ ఏర్పాటు చేసి, ఆ మొత్తాన్ని ఫండ్‌కు జమచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలా ఇస్తేనే టికెట్ల రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తామని స్పష్టంచేశారు. ఆ మేరకు ఒక జీవో జారీ చేస్తామని చెప్పారు. మంగళవారం సాయంత్రం సినీకార్మిక సంఘాలు యూసుఫ్‌గూడ పోలీసు గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రికి సన్మాన కార్యక్రమం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. సినీ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవడానికి సినీ కార్మిక వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని

(మిగతా 2వ పేజీలో)



## సాక్షులను బెదిరిస్తే ఇకపై నేరుగా ఎఫ్ఐఆర్

### సుప్రీంకోర్టు కీలక తీర్పు

సాక్షుల బెదిరింపు కేసుల్లో కోర్టు ఫిర్యాదు అక్కర్లేదన్న సుప్రీం

పోలీసులే చర్యలు తీసుకోవచ్చని స్పష్టీకరణ

కోర్టు నుంచి రాతపూర్వక ఫిర్యాదు అవసరం లేదని స్పష్టీకరణ

ఐపీసీ సెక్షన్ 195ఏపై సర్వోన్నత న్యాయస్థానం స్పష్టత

ఈ విషయంలో కేరళ, కర్ణాటక హైకోర్టుల తీర్పులను తోసిపుచ్చిన ధర్మాసనం

## 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి

ఆ ప్రతిపాదనలు సిద్ధం చేయండి

త్వరలో మహారాష్ట్రకు వెళ్లి సంప్రదింపులు జరుపుతాం

కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ బాధ్యత కాంట్రాక్టర్లదే

సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించి 80 టీఎంసీల జలాలను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను

(మిగతా 2వ పేజీలో)

## కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు

సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన

హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా

చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్





### మావోయిస్టులు ఇష్టంతోనే

## బయటకు వస్తున్నారు

### : డీజీపీ శివధర్‌రెడ్డి

హైదరాబాద్ : పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టులను కాపాడుకుంటామని డీజీపీ శివధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. లొంగిపోయిన వారిని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసు అని పేర్కొన్నారు. మావోయిస్టులు ఎవరికి వారు ఇష్టంతోనే బయటకు వస్తున్నారని.. అలాంటి వారి మీద మావోయిస్టులు యాక్షన్ తీసుకుంటామనడం కరెక్ట్ కాదని చెప్పారు. సిద్ధాంతపరంగా వారు ఎంత పడిపోయారో దీనిని బట్టి తెలుస్తున్నదని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా డీజీపీ చెప్పారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ మేరకు వారిద్దరూ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, శాంతిభద్రతల అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతితో కలిసి డీజీపీ ఆ వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల పేరిట ప్రకటించిన రివార్డు మొత్తం నుంచి చంద్రన్నకు రూ.25 లక్షలు, బండి ప్రకాశ్‌కు రూ.20 లక్షల చొప్పున డీడీలను అందించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టు కీలక నేతలు, నాలుగు దశాబ్దాలకు పైగా అండర్‌గ్రౌండ్‌లో పనిచేసిన ఇద్దరూ జనజీవన స్రవంతిలో కలిశారని చెప్పారు. ఈ ఏడాదిలో 427 మంది మావోయిస్టు అండర్ గ్రౌండ్ కేడర్లు సాయుధ పోరాటాన్ని వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చాయన్నారు. మావోయిస్టు భావజాలాన్ని ఓడించడం ఎవరితరం కాదని చంద్రన్న తేల్చి చెప్పారు. డీజీపీ ఎదుట లొంగిపోయిన అనంతరం ఆయన

(మిగతా 2వ పేజీలో)

### హైదరాబాద్‌ను కబ్జా చేయడానికి

# మజ్లిస్ ప్రయత్నిస్తోంది

### కేసీఆర్ గంట పాదయాత్ర చేసి ఓట్లు అడగాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీజేపీ జోరు పెంచించింది. మంగళవారం ఉత్తరాది తరహా కార్పెట్ బాంబింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏకకాలంలో 50 ప్రాంతాల్లో బీజేపీ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు, శ్రీనగర్‌కాలనీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నియోజకవర్గవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...'గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబపాలన, అవినీతి, దుర్మార్గపు పాలన పోవాలని, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా కాంగ్రెస్‌కు ఓటు వేశారు. కేసీఆర్ రహదారులను అద్దంలా తయారు చేస్తా అన్నారు. బోరబండ, రహ్మత్‌నగర్, షేక్‌పేట్, శ్రీనగర్ కాలనీ, ఎక్కడైనా గంట పాదయాత్ర చేసి ఓట్లు అడగాలి'అని కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. పేరుకే

(మిగతా 2వ పేజీలో)





## గ్రామీణ యువత కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు

::: డిప్యూటీ సీఎం భట్టి

వచ్చే ఏడాది నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు

దేశానికే ఆదర్శంగా తెలంగాణ విద్యారంగం

# తీరం దాటిన 'మొంథా' తుపాను

మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటిన మొంథా తుపాను

నర్సాపురం సమీపంలో తీరాన్ని తాకినట్టు విపత్తుల సంస్థ వెల్లడి

రానున్న 6 గంటల్లో బలహీనపడనున్న తీవ్ర తుపాను

బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం


ఉత్తర కోస్తా, గోదావరి జిల్లాలకు వర్ష సూచన

రాయలసీమ జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలుపడొచ్చని అంచనా



ఆంధ్రప్రదేశ్‌ను వణికించిన 'మొంథా' తీవ్ర తుపాను తీరాన్ని దాటింది. మంగళవారం రాత్రి 11:30 గంటల నుంచి 12:30 గంటల మధ్య మచిలీపట్నం-కాకినాడ మధ్య నర్సాపురం సమీపంలో ఇది తీరాన్ని దాటినట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. ప్రస్తుతం భూభాగంపై

(మిగతా 2వ పేజీలో)



## హరీశ్‌రావుకు పితృవియోగం

# పెంచిన టికెట్ల రేట్లలో 20% కార్మికులకే!

సంఘాలకు సూచించారు. ప్రభుత్వం నుంచి వెల్ఫేర్ ఫండ్‌కు రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. 'చాలామంది సినిమా పెద్దలు టికెట్ రేట్లు పెంచాలని నా దగ్గరకు వస్తున్నారు. ధర పెంచితే నిర్మాత, హీరోలకు ఆదాయం పెరుగుతుంది. కార్మికులకు మాత్రం దాని ఫలాలు దక్కడం లేదు. మీ శ్రమతో సంపాదించిన ప్రతి రూపాయిలో మీకు భాగస్వామ్యం ఉండాలి. టికెట్ రేట్లు పెంచడం ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం వెల్ఫేర్ ఫండ్ ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇస్తుంది. కృష్ణానగర్‌లో మూడునాలుగు ఎకరాల స్థలం చూడండి. సినీ కార్మికుల పిల్లల చదువుల కోసం నర్సరీ నుంచి 12వ తరగతి వరకు కార్పొరేట్ స్థాయి పాఠశాలను నిర్మిస్తాం. టిఫిన్, లంచ్, ఉన్నత విద్య అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అసోసియేషన్‌కు భవనం లేదని నా దృష్టికి వచ్చింది. కొంత స్థలం కేటాయించి, నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఫైటర్స్, సినీ కార్మికుల ప్రాక్టీస్ కోసం స్థలం కావాలన్నారు. ఫ్యూచ ర్‌సిటీలో మీకు కావా ల్సిన ఏర్పాట్లు చేస్తాం'అని సీఎం హామీ ఇచ్చారు.

**హాలీవుడ్‌కు కూడా హైదరాబాద్ వేదికవ్వాలి**

హైదరాబాద్ నగరం హాలీవుడ్ సినిమా షూటింగ్‌లకు వేదిక కావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. 'ఒకనాడు తెలుగు సినీ పరిశ్రమను మద్రాసీ అని పిలిచేవారు. నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి, అగ్ర నటులు నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వర్ రావు, కృష్ణ, రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావు వంటి మహానుభావులు తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలిరావడాన్ని ప్రోత్సహించారు. సినీ కళాకారులు, కార్మికులు ఎంతో కష్టపడతారు. నగదు బహుమతుల కంటే కొట్టే చప్పట్లు, సన్మానంలో కప్పిన శాలువాలతోనే సంతోషపడతారు. కవులు, కళాకారులను సన్మానించే కార్యక్రమం పదేళ్లు ఆగిపోయింది. ఆగిపోయిన నంది అవార్డుల కార్యక్రమాన్ని ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో గద్దర్ ఫిలిం అవార్డుల రూపంలో అందిస్తున్నాం. నంది అవార్డులను గెలవడమే గొప్ప అనుకున్నాం. కానీ, తెలుగు సినీ పరిశ్రమ ప్రపంచంలోనే గొప్పదైన ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ విజయం వెనుక డైరెక్టర్లు, నటులే కాదు.. కార్మికుల శ్రమ కూడా ఉంది. తెలుగు సినిమాల షూటింగ్ ఇతర దేశాల్లో జరగడం కాదు.. ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక కావాలన్నది నా ఆలోచన. మీరంతా అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చే బాధ్యత మాది'అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047



డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ పెడతామని చెప్పారు.

**నిర్ణయం తీసుకున్నాక వెనక్కి పోను..**

సినీ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెలలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలి పారు. 'మహాభారతంలో నాకు నచ్చిన క్యారెక్టర్ కర్ణుడు. మిత్ర ధర్మాన్ని ఉల్లంఘించకుండా ప్రాణత్యాగం చేశాడు. మీకు అండగా నేను నిలబడతా. సమస్యలు పరిష్కరిస్తా. నిర్ణయం తీసుకోనంత వరకే నేను ఆలోచిస్తాను. తీసుకున్నా క ఆలోచన చేయను. నవంబర్ చివర లో మళ్లీ మీ సంఘాల నాయకులను కలుస్తా. ప్రతి విషయంలోనూ నిర్దిష్టమైన ప్ర ణాళికతో ముందుకెళతాం. నిర్మాతలతో మీకు ప్రతిష్టంభన వచ్చినపుడు.. మీరు రాణించాలంటే కార్మికులను కుటుంబ సభ్యుల్లా చూసుకో వాలని దర్శక, నిర్మాతలకు చెప్పాను. మీ సమ స్యలను తెలుసుకోవడానికి నేనే కృష్ణానగర్‌కు వస్తా. కార్మికులకు ఇళ్ల గురించి అడిగారు.. ఎంతవరకు సాయం చేయగలనో అంచనా వేసుకున్నాక 24 క్రాఫ్ట్ నాయకులను పిలిచి మాట్లాడుతా' అని సీఎం హామీ ఇచ్చారు.

## కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి

ఆదేశించారు. ఈ బరాజ్ నిర్మాణంతో మహా రాష్ట్రలో ఏర్పడే ముంపుపై అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు త్వరలో మహారాష్ట్రలో పర్యటించనున్న ట్టు ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నుంచి సుందిళ్ల బరాజ్‌కి గ్రావిటీ ద్వారా నీళ్లను తరలించి అక్కడి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎత్తిపోయాలనే ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను ఈ సమావేశంలో సూత్రప్రాయంగా ఆమో దించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించినా 80 టీఎంసీల నీళ్లను తరలించుకోవచ్చనే వాదన ను ఈ సమావేశంలో సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీఓ) అధికారులు తోసిపుచ్చారు. కనీసం 149 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మిస్తేనే 80 టీఎంసీలను గ్రావిటీతో సుందిళ్ల వరకు తరలించగలమని స్పష్టం చేశారు. దీంతో 150 మీటర్ల ఎత్తు లో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణహిత ప్రాజెక్టు కింద గతంలో నిర్మించిన పనులను వినియోగంలోకి తెచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగునీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనల రూపకల్పన జరగాలన్నారు. సుందిళ్ల బరాజ్‌కు సత్వరం మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**కాళేశ్వరం మరమ్మతుల బాధ్యత కాంట్రాక్టర్లదే..**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ బాధ్యత నిర్మాణ సంస్థలదేనని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చిచెప్పారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ %–%2021 ప్రకారం 5 ఏళ్లలోపు దేశంలోని ఆనకట్టల భద్రతకు సంబంధించిన సమగ్ర మూల్యాంకనం పూర్తి చేయాల్సి ఉండగా, ఈ విషయంలో రాష్ట్రం వెనకబడిందని పేర్కొంటూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 17న సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలోని 173 ఆనకట్టల భద్రతకి సంబంధించి మూల్యాంకనం పూర్తిచేసేందుకు 15 నెలల సమయమే మిగిలి ఉందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్వయంగా సమీక్ష నిర్వహించాలని సీఎంకు కేంద్ర మంత్రి సూచించారు. దీంతో కేంద్రం నిర్దేశించిన గడువులోగా అన్ని ఆనకట్టల భద్రతకు సంబంధించి మూల్యాంకనం పూర్తిచేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. పురోగతి విషయంలో ఆనకట్టలవారీగా స్థితిగతుల నివేదిక రూపొందించాలని, నవంబర్ రెండోవారంలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# సాక్షులను బెదిరిస్తే ఇకపై నేరుగా ఎఫ్ఐఆర్

### ::: సుప్రీంకోర్టు కీలక తీర్పు



కేసుల్లో సాక్షులను బెదిరించడంపై సుప్రీంకోర్టు మంగళవారం ఒక చారిత్రక తీర్పు వెలువరించింది. తప్పుడు సాక్ష్యం ఇవ్వాలంటూ సాక్షులను బెదిరించడం (ఐపీసీ సెక్షన్ 195ఏ) కాగ్నిజబుల్ నేరమని స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలపై పోలీసులు కోర్టు నుంచి ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు అవసరం లేకుండానే నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేపట్టవచ్చని తేల్చిచెప్పింది. జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. "ఐపీసీ సెక్షన్ 195ఏ కింద నమోదయ్యే నేరం కాగ్నిజబుల్ అయినప్పుడు, సీఆర్‌పీసీ సెక్షన్ 154, 156 కింద చర్యలు తీసుకునే పోలీసుల అధికారాన్ని శంకించలేం" అని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. ఈ అంశంపై కేరళ ప్రభుత్వం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లను విచారించిన అనంతరం ఈ తీర్పు ఇచ్చింది. గతంలో ఇలాంటి కేసుల్లో కోర్టు నుంచి ఫిర్యాదు తప్పనిసరి అని పేర్కొంటూ కేరళ, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఐపీసీ సెక్షన్ 195ఏ (2006లో చేర్చారు) అనేది సెక్షన్ 193 నుంచి 196 వరకు ఉన్న ఇతర నేరాల కంటే భిన్నమైనదని, ప్రత్యేకమైనదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. "ఒక సాక్షి కోర్టుకు రాకముందే, చాలా కాలం ముందే బెదిరింపులు ఎదుర్కోవచ్చు. బాధితుడైన సాక్షి లేదా ఇతరులు వెంటనే పోలీసులను ఆశ్రయించడానికి వీలుగానే ఈ నేరాన్ని కాగ్నిజబుల్‌గా వర్గీకరించారు" అని ధర్మాసనం వివరించింది. అంతేకాకుండా, సీఆర్‌పీసీలోని సెక్షన్ 195ఏ (2009లో చేర్చారు) బాధితులకు మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని ఒక అదనపు పరిహార మార్గంగా మాత్రమే కల్పిస్తోందని స్పష్టం చేసింది. అందులో వాడిన 'చేయవచ్చు' (%మ్ఖఎ%) అనే పదం, బాధితులు కేవలం మేజిస్ట్రేట్‌ను మాత్రమే ఆశ్రయించాలనే నిబంధన తప్పనిసరి కాదని సూచిస్తోందని పేర్కొంది. ఈ తీర్పుతో, 2023 ఏప్రిల్ 4 నాటి కేరళ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. నిందితుడిని రెండు వారాల్లోగా ట్రయల్ కోర్టు ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. అయితే, ఇతర కారణాలపై బెయిల్ కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు అతడికి అవకాశం ఉందని స్పష్టం చేసింది. అదేవిధంగా, యోగేష్ గౌడర్ హత్య కేసుకు సంబంధించి సీబీఐ ఫిర్యాదుపై ధార్వాడ్ మేజిస్ట్రేట్ 2020లో జారీ చేసిన ఆదేశాలను పునరుద్ధరించింది. ఈ కేసును కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ఈ విషయంలో కేరళ, కర్ణాటక హైకోర్టుల వ్యాఖ్యానాలు "తప్పులతో కూడినవి, నిలకడలేనివి" అని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

# మావోయిస్టులు ఇష్టంతోనే బయటకు వస్తున్నారు

మాట్లాడారు. లాల్‌సలాం అంటూ తాను మాట్లాడారు. 'ఇది లొంగుబాటు కాదు.. ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో మేం జనంలోకి వచ్చి పనిచేయాలనుకుంటున్నాం. పార్టీలో అంతర్గతంగా చీలిక వచ్చింది ఇది క్లియర్. అవకాశం వచ్చిప్పుడు నేను పిలుస్తా మీరు (మీడియాను ఉద్దేశించి) రండి. నేను మాట్లాడుతా. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేవ్‌జీ అలియాస్ తిప్పరి తిరుపతిని పార్టీ ఎన్నుకుంది. పార్టీలో చీలిక వచ్చింది కాఁబట్టి ఎవరి మార్గం వారు ఎంచుకున్నారు. మా మార్గం మేము ఎంచుకున్నాం. నేను మాత్రం పార్టీ లైన్‌నే సమర్థిస్తున్న. దేవ్‌జీకి సపోర్ట్ చేస్తున్న. సోనును వ్యతిరేకిస్తున్న. మాకు కూడా ప్రజల మధ్య పనిచేసే కేడర్ ఉన్నారు'అని చెప్పారు.

**చంద్రన్న నేపథ్యం**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన ప్రసాద్‌రావు పదోతరగతి వరకు స్వగ్రామంలోనే చదువుకున్నాడు. 1979లో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ (బైపీసీ) చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఆర్గనైజర్‌గా వ్యవహరించిన దగ్గు రాజలింగుతో చంద్రన్నకు పరిచయం ఏర్పడింది. ఆయన ప్రభావంతో ఆర్ఎస్‌యూలో చేరి 1980లో మల్లోజుల కిషన్‌జీకి కొరియర్‌గా పనిచేస్తూ హైదరాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్న కేఎస్ గ్రూప్‌కు సమాచారం చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. 1980 జూలైలో ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆసిఫాబాద్ దళంలో సభ్యుడిగా పనిచేశారు. 1981లో పీపుల్స్‌వార్ ఆవిర్భావం తర్వాత సిర్పూర్ దళ కమాండర్‌గా 1983లో బాధ్యతలు చేపట్టారు. 1995 నుంచి నార్త్ తెలంగాణ స్పెషల్‌జోనల్ కమిటీ సభ్యునిగా పనిచేశారు. 2007లో నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2008లో కేంద్రకమిటీ సభ్యుడు అయ్యారు. 2021లో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 2024 డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీ బాధ్యతలు బడే దామోదర్ అలియాస్ చొక్కారావుకు అప్పగించిన తర్వాత సీసీ మెంబర్‌గా, తెలంగాణ కమిటీకి మార్గదర్శిగా వ్యవహరించారు. డివిజనల్ కమిటీ సభ్యురాలు మోతీబాయి అలియాస్ రాధక్కను 1989లో వివాహం చేసుకున్నారు. ఆమె 2013 జూన్‌లో భద్రాద్రి కొత్తగూడెంలో అరెస్టు అయ్యింది. 2015లో జైలు నుంచి విడుదలై ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలోని తన స్వగ్రామంలో నివసిస్తోంది.

**ప్రభాత్‌పేరిట పత్రికా ప్రకటనలు ఇచ్చేది బండి ప్రకాశే..:**

బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ స్వస్థలం మంచిర్యాల జిల్లా మందమర్రి. 1983లో కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో ఏడో తరగతి వరకు చదివాడు. రాడికల్ యూత్ లీగ్ (ఆర్‌వైఎల్)లో 1984లో చేరాడు. తర్వాత పుల్లూరి ప్రసాదరావు నాయకత్వంలో సిర్పూర్ సాయుధ దళంలో కొనసాగాడు. 1984లో సీపీఐ నాయకుడు వీటీ అబ్రహం హత్యలో పాల్గొని జైలుకు వెళ్లాడు. 1988లో ఆదిలాబాద్ సబ్ జైలు నుంచి పారిపోయి 1989లో అండర్ గ్రౌండ్‌కు వెళ్లాడు. కొన్నాళ్లకు సిద్ధాంతపరమైన విభేదాలు రావడంతో దళాన్ని వదిలి హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో సుతారి మేస్త్రీగా పనిచేశాడు. అబ్రహం హత్యకేసులో 1992లో మరోసారి అరెస్టు కాగా. జీవితఖైదు పడి చంచల్‌గూడ జైలుకు వెళ్లాడు. 2004లో మెర్సీ గ్రౌండ్స్‌లో జైలు నుంచి విడుదలయ్యాడు. శాంతిచర్చల సమయంలో నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ నుంచి ప్రాతనిధ్యం వహించాడు. 2005లో శాంతి చర్చలు విఫలం కావడంతో మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లాడు. 2008 నుంచి 2011 వరకు చర్ల%–%శబరి ఏరియా కమిటీ ఇన్‌చార్జ్‌గా, 2012లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది, ఆదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. 2015లో ఆరోగ్యం క్షీణించడంతో సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ ఇన్‌చార్జ్‌గా, ప్రజావిముక్తి పత్రిక సంపాదకుడిగా నియమించారు. 2015 నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ (టీఎస్‌సీ) ప్రెస్‌టీం ఇన్‌చార్జ్ కొనసాగుతూ సీపీఐ మావోయిస్టు పార్టీ పత్రికా ప్రకటనలు 'ప్రభాత్'పేరుతో విడుదల చేస్తున్నాడు.

## హైదరాబాద్‌ను కబ్జా చేయడానికి మజ్లిస్ ప్రయత్నిస్తోంది

జూబ్లీహిల్స్ ఇక్కడ రోడ్డుపై అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలదే బాధ్యత కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్‌పోటీ చేస్తోందన్నారు. ఎంఐఎం నేతలు వచ్చి ప్రచారం చేస్తున్నారని, హైదరాబాద్‌ను కబ్జా చేయడానికి మజ్లిస్ పార్టీ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఎర్రగడ్డ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ ఏకైక ప్రత్యామ్నాయంగా మారిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో దీపక్‌రెడ్డిని గెలిపిస్తే తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడానికి అది నాందిగా నిలుస్తుందన్నారు. బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, రెండేళ్లు కావొస్తున్నా హామీల అమలులో చిత్తశుద్ధి లేదని చెప్పారు.

# తీరం దాటిన 'మొంథా' తుపాను

ప్రవేశించిన ఈ తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే 6 గంటల్లో ఇది తీవ్ర తుపాను నుంచి తుపానుగా బలహీనపడనుందని వెల్లడించారు. తుపాను ప్రభావంతో బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం.. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. తుపాను ప్రభావం రాయలసీమ జిల్లాలపై కూడా ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రకాశం, నెల్లూరుతో పాటు కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. తుపాను తీరం దాటినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. రాగల 24 గంటల్లో ఏపీతో పాటు తెలంగాణ, ఒడిశా, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## గ్రామీణ యువత కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు ::: డిప్యూటీ సీఎం భట్టి

మధిర: తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా ఆర్థిక శాఖలో ప్రణాళి కలు రూపొందించి ముందుకు సాగుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధి రలో మంగళవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టణాలకు వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోనే అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో మెటీరియల్‌తోపాటు డిజిటల్ లైబ్రరీ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రం, దేశంలో నిష్ణాతులైన అధ్యాపకులతో ఆన్‌లైన్ బోధన ఉంటుందని చెప్పారు. తొలి విడతగా ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో వీటిని ప్రారంభించేలా ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెలిపారు. విద్యావ్యవస్థలో గేమ్ చేంజర్‌గా నిలిచే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని, ఇప్పటికే నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని భట్టి తెలిపారు. విద్యార్థులు పోషకాహార లోపంతో ఇబ్బంది పడొద్దనే భావనతో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించాలని నిర్ణయించగా, ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలల్లో అవసరమైన వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామని వెల్లడించారు. అంతేకాక ప్రతీ మండలంలో పదేసి గ్రామాలకు ఒకటి చొప్పునమూడు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి దశలవారీగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సీఎస్ఆర్ నిధుల ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నికోలస్, ఇంటర్మీడియెట్ విద్య కార్యదర్శి ఆదిత్య భాస్కర్, ఈడబ్ల్యూఎస్ ఐడీ ఎండీ గణపతిరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

**ఎన్పీడీసీఎల్‌కు రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు**

మధిర: అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ ఎస్ఓ సర్టిఫికెట్లు టీజీ ఎన్పీడీసీఎల్‌కు దక్కా యి. ఖమ్మం జిల్లా మధిరలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరైన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఈ సర్టిఫికెట్లను ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి అందజేశారు. విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతకు గుర్తింపుగా ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికెట్ దక్కిందని భట్టి తెలిపారు. అలాగే, ఉద్యోగుల భద్రతకు తీసుకుంటున్న సురక్షా ప్రమాణా లను గుర్తిస్తూ ఐఎస్ఓ 45001:2018 ఆక్యుపే షనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సర్టిఫికె ట్ జారీ అయిందన్నారు. ఈ సర్టిఫికెట్లను హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జారీ చేయగా, తెలంగాణలో మొదటిసారి ఎన్పీడీసీఎల్ సంస్థకు దక్కడం విద్యుత్ రంగంలో మైలురాయిగా నిలుస్తుందని భట్టి తెలిపారు.

# హరీశ్‌రావుకు పితృవియోగం

హైదరాబాద్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు.. హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బోడుప్పల్ రా చెరువు క్రింద అక్రమాణ నిర్మాణాలు!

**డివిజన్‌లో ఎటు చూసినా అక్రమ నిర్మాణాలే.**

**మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి...?**

**పదవులు లేకున్నా
రాజకీయ నాయకులదే హవా.**

**రాజకీయ నాయకులతో కుమ్మక్కైన
అధికారులు, చైన్ మెన్లు.**




వాయిస్ టుడే న్యూస్ అక్టోబర్ 28 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ రాచెరువు క్రింద అప్పటి లే అవుట్ లో ప్రభుత్వ స్థలం కలిసిందని అప్పుడు జిల్లా అధికారులు లే అవుట్ ను, రద్దు చేసిన సంగతి తెలిసిందే..? ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అదే లేఅవుట్ లో అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆ ఇళ్లకు గత కమిషనర్ మున్సిపల్ నుండి అనుమతి ఇచ్చారు. కొంతమంది పెద్ద మనుషులు ఆ ఇళ్లపై ఫిర్యాదు చేసి గతంలో రద్దు చేసిన కాపీని కమిషనర్ కి ఇవ్వడంతో వెంటనే ఆ యొక్క అనుమతిని రద్దు చేయడం జరిగింది. అంతలోనే ఆ అధికారికి బదిలీ కావడంతో అదే చోటు లో అక్రమ కట్టడాలు మొదలుపెట్టారు. వాటి పై బోడుప్పల్ నూతన మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, ఈ అక్రమ కట్టడాల వెనుక అధికార పార్టీకి చెందిన నాయకుడు ఉన్నారని, వారితో అధికారులు చేతులు కలిపినందుకే ఈ అక్రమ నిర్మాణాల జోలికి రావడం లేదని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. ఒక పేదవాడు అన్ని అనుమతులతో ఇళ్లు కట్టుకున్న ఏదో ఒక కారణంతో చెప్పి నానా ఇబ్బందులు పెడుతూ కూల్చివేస్తున్నారు. కానీ ఒక ధనవంతుడు అనేక కబ్జాలు చేసి అక్రమంగా నిర్మాణాలు చేస్తే వాటికి మాత్రం నోటీసులు పంపించాము అని చేతులు దులుపుకోవడం తప్ప చర్యలు మాత్రం శూన్యం, అధికార బలం ఉంది అనీ వారికి భయపడుతున్నారా..? లేక వారితో కుమ్మక్కై లావాదేవీలు తీసుకుంటున్నారా..? పేదవాడికి ఒక న్యాయం ధనవంతుడికి ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్న బోడుప్పల్ కమిషనర్ అక్రమణ నిర్మాణాలతో బోడుప్పల్ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న రాజకీయ నాయకులు, అధికారులు.. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలను తొలిగించి ప్రజలను మోసం చేస్తున్నా, కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు కోరుకుంటున్నారు.



## ట్రాఫిక్ జాంను నివారించడానికి ప్రత్యామ్నాయ రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలి

### రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కె.యం. ప్రతాప్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(వాయిస్ టుడే): చింతల్లోని మెయిన్ రోడ్ ( పాత గ్రీన్ హోటల్ భవనం) నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, సుమారు రెండు లక్షల మంది ప్రజలు, రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారు. ఈ యొక్క ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. కావున ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కోరిన, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ అలాగే విమానపురి కాలనీలో, సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కాలనీవాసులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ కోరగా, ఆయన వెంటనే స్పందించి వారితో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కలిసి పరిస్థితిని వివరించారు. కాలనీవాసులు సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని తెలుపుతున్నారన్నారు. ఇంకనూ సెల్ టవర్‌ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గాని, అక్యూపెన్సీ గాని లేదన్నారు. కావున కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

## కోటి దీపోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం వేద పండితులు పూర్ణ కుంభముతో కూన శ్రీశైలం గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కార్తీకమాసంలో ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో గాజులరామారంలో కోటి దీపోత్సవం చాలా ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు..

ఈ దైవ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి వారి యొక్క భక్తిని చాటుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నకులేశ్వరి దేవి సిద్దిపేట నిర్వాహకులు నందు పంతులు వారి మిత్రబృందం మరియు యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, ప్రభు గౌడ్, దుగ్యాల ప్రసాద్, కూన రాఘవేంద్ర గౌడ్, రవి, వాస శ్రీనివాస్ గుప్తా, బిల్లా, భరత్, చిలుక,మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏవిబీపురం కాలనీ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన జన సైనికులు

### అభినందించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఏవీబీపురంలో ఈ నెల 26న జరిగిన ఏవిబీపురం కాలనీలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి కాలనీ ప్రెసిడెంట్ గా పెద్దింటి సింహాద్రి మరియు జనరల్ సెక్రటరీగా కలమట వెంకటరావు ఘన విజయంలో జన సైనికులు సాధించిన శుభ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ"ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి ప్రతీకగా, ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే నిజమైన ప్రజా సేవకులమవుతామని తెలిపారు. అనంతరం విజయం సాధించిన నేతలకు శాలువాలుతో సన్మానిస్తూ భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జనసేన నాయకులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# హైడ్రా పేరు చెప్పి పేదవాళ్ళ దగ్గర వసూళ్లు!

**పేద ప్రజలకు న్యాయం చేయండి
అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా?**

**వసూలు చేస్తున్న వ్యక్తులను
వెంటనే అరెస్టు చేయాలి: సంటి శ్రీనివాస్**

**బోడుప్పల్ గౌతమ్ నగర్‌లో ప్రభుత్వ స్థలం
సుమారు 2400 గజాలు కబ్జా**



టిఆర్ఎస్ 12వ డివిజన్ ఇంచార్జ్ సంటి శ్రీనివాస్.

వాయిస్ టుడే న్యూస్ అక్టోబర్ 28 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చెరువులపై, కుంటలపై, ప్రభుత్వ స్థలాలను కబ్జా కాకుండా హైడ్రా సంస్థా ను ప్రారంభించారు. దాని అనుకూలంగా తీసుకొని కొంతమంది ఆలీబాబా అరడజను దొంగలు,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ గౌతమ్ నగర్ కాలనీ లో సుమారు15 సంవత్సరాల నుండి చెరువు సమీపంలో నివసిస్తున్న పేద ప్రజలను ఆ అలీబాబా దొంగలు హైడ్రా పేరు చెప్పి బెదిరించి హైడ్రా కూల్చివేతలను ఆపాలంటే కోర్టు కర్చులు, లాయర్ ఖర్చులు అని ఏమి తెలియని పేద ప్రజల వద్ద అబద్ధపు మాటలు చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ.10,000 నుండి రూ.5,000 వరకు వసూలు చేశారు. ఇప్పుడు అదే అలిబా దొంగలు మేడిపల్లి తాహాసిల్దార్ బదిలీ కావడంతో మేడిపల్లి కార్యాలయంలో తాహాసిల్దార్ లేనందున ఇదే అదునుగా భావించి ఆ ప్రజలు వద్ద వసూలు చేసిన డబ్బుతో మరో 2400 గజాల స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. అని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ 12వ డివిజన్ ఇంఛార్జి సంటి శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికైనా పేద ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బును వారికి తిరిగి ఇవ్వాలని ఒక దిక్కు కూల్చివేతలు అంటూ వసూలు చేసుకుంటూ మరో దిక్కు కబ్జాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల నుండి పైసలు వసూలు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కబ్జా చేస్తున్నా ఆ యొక్క ప్రభుత్వం స్థలాన్ని రెవిన్యూ అధికారులు వెంటనే ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## PMC పరిధిలో ప్రజాబాట కార్యక్రమం

### ఎలక్ట్రికల్ విభాగం పర్యటన



వాయిస్ టుడే న్యూస్ అక్టోబర్ 28 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఐఐసిటి కాలనీ మరియు వెంకటరమణ కాలనీ ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు.ఈ పర్యటనలో ఎలక్ట్రికల్ అధికారులు డీఈ లింగమయ్య, ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, ఎస్.ఎల్.ఐ. లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు. వారితో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీ లో వోల్టేజ్ సమస్యలను వివరించగా, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు,వెంటనే డీఈ లింగమయ్య స్పందిస్తూ త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు బడ్జెట్ పెట్టి, రెండు నెలలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే వినియోగ దారులు అందరు సకాలంలో బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో లైన్ మెన్లు, ఏఎల్ఎం లు, జెఎల్ఎంలు, యాసారం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## చట్ పూజలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(వాయిస్ టుడే) "సూర్యుడి కిరణాలు మీ జీవితాన్ని ప్రకాశవంతం చేయాలని, సౌభాగ్యం మీ ఇంటిని నింపాలని ఈ చట్ పూజ సందర్భంగా శుభాకాంక్షలు." మనం జరుపుకుంటున్న చట్ పూజ అనేది సూర్య దేవుడిని ఆరాధించే పవిత్రమైన పండుగ . ఈ పండుగలో మనం ప్రకృతికి, సూర్యుడికి మరియు నీటికి కృతజ్ఞత తెలుపుతాము. ఈ పండుగ మనకు సహజ వనరుల ప్రాధాన్యతను, శ్రమ మరియు భక్తిని గుర్తు చేస్తుంది. కుటుంబ సమగ్రత, శ్రద్ధ, మరియు విశ్వాసానికి ఇది ఒక చిహ్నం.

**అందరికీ చట్ పూజ శుభాకాంక్షలు.**

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య, కమిటీ మరియు కాలనీ పెద్దలు , కాంగ్రెస్ నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.



## చట్ ఘాట్ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తి మగ్దూంనగర్ బీహార్ బస్తి లో సోమవారం సాయంత్రం మంగళవారం ఉదయం యూపీ బీహార్ సోదరులు నిర్వహించే చట్ ఘాట్ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యూపీ బీహార్ సోదరులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కోరినారు. అలాగే యూపీ బీహార్ సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, సాయిలు యాదవ్, శ్రీధర్, మహంకాళి, సాంబయ్య, భాస్కర్, యూపీ బీహార్ సోదరులు ముఖేష్, రాజ్ కుమార్ సింగ్, గుల్టన్, రితీష్, కుందన్, సుభాష్, హరి బాల్ సింగ్, సత్యనాథ్ యాదవ్, సురేందర్ సింగ్ యాదవ్, జమునాత్ శర్మ, రాజ బలి, శోభన్, పునీత్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకొని నేడు మొదటి మంగళవారం సిద్ధి గణపతి రోజు సందర్భంగా ఉదయం పంచామృత అభిషేకం ప్రత్యేక విశేష సింధూర వర్ణం అలంకరణతో ప్రత్యేక దర్శనమిస్తున్న సిద్ధి గణపతి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కార్తీకమాసం పురస్కరించుకొని మహిళలు కార్తీకమాస దీపారాధన నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సిద్ధి గణపతిని దర్శించుకున్నారు. నిత్య అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు శ్రీ సిద్ది గణపతి స్వామివారి ఆశీర్వాదం ప్రజలపై ఉండాలని ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులు,జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు మహిళలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 29 అక్టోబరు 2025



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సాయిబాబా చౌదరి

కూకట్ పల్లి, అక్టోబర్ 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మందలపు సాయిబాబా చౌదరి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో మంగళవారం తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం అనుక్షణం తపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు, కూకట్ పల్లి నియోజకవర్గం బండి రమేష్ తో కలిసి పని చేయడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈ నేపద్యంలో డివిజన్ ప్రజలకు అనుక్షణం అండగా ఉండాలని కోరుతూ పెద్దల ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబాతో పాటు కేపి హెచ్ బి కి చెందిన నాయకులు గేదెల అనీల్ కుమార్, వాసిరెడ్డి సుధీర్, రత్నాకర్, కాజా, నవీన్, ప్రదీప్, సి హెచ్ గోవిందా రాజు, ఎం సురేష్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎస్పీ దంపతులు

పటాన్చెరు : ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించుకునే ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సూర్య అస్తమయం నుండి ఉపవాస దీక్షలతో ప్రారంభమైన ఛట్ పూజ కార్యక్రమాలు మంగళవారం ఉదయం సూర్యోదయంతో సూర్య భగవానుడుని ఆరాధిస్తూ ఘనంగా ముగిసాయి. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ముగింపు కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఉత్తర భారతీయుల ప్రజలందరికీ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, భారీ సంఖ్యలో ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుకలు

నాచారం (వాయిస్ టుడే):బిఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఎక్స్ మార్కెట్ డైరెక్టర్ పి వేణుగోపాల్ రెడ్డి, టి లక్ష్మణ్, ఏ పరుశురాం, గౌస్, మనోహర్ క్రైసర్ తదితరులు పాల్గొని వంశీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులకు సైబర్ క్రైమ్స్పై అవగాహన

నాచారం (వాయిస్ టుడే):పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో %వా×% మైబెల్లీ, సిబ్బంది ఈరోజు సైబర్ క్రైమ్స్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించడం, బాలికల భద్రతకు సంబంధించిన అంశాలపై సూచించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.







## స్కందగిరి టెంపుల్‌లో ఘనంగా కార్తీక మాస పూజలు

### అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): సికింద్రాబాద్ లోని స్కందగిరి దేవాలయంలో పవిత్ర కార్తీక మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక పూజలు, వ్రతాలు, దీపారాధన మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవడంతో స్కందగిరి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం సందర్భంగా భక్తులు పాల్గొని 365 వత్తులను దీపాలను వెలిగించారు. దాదాపు 6 కోట్ల వ్యయంతో ఆలయం ఆధ్వర్యంలో సిద్ధం చేసిన స్వామి వారి బంగారు వ్రతం త్వరలో అందుబాటులోకి రానుంది. స్కందగిరి క్షేత్రంలో పూర్తిగా పండుగ వాతావరణం, భక్తుల కోలాహలం నెలకొంది.



## జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



హైద్రాబాద్,(వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.. జూబ్లీహిల్స్ యూసుఫ్ గూడా లోని బోరబండ డివిజన్ బూత్ నెంబర్ 167 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మీ కష్టాలని తీరుతాయని. పేదలకు అండగా నిలుస్తుందని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్ బూత్ నెంబర్ 167 కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గుండ్లపెల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, గుండు నరసింహ,లకన్, బి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు గురునానక్ దేవ్ జీ జయంతి వేడుకలు

### 3న అఫ్జల్ గంజ్‌లోని శ్రీ గురు సింగ్ సభ నుండి నగర కీర్తనలు ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 28: సిక్కుల తొలి గురువు గురు నానక్ దేవ్ జీ 556వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు... గురుద్వారా శ్రీ గురు సింగ్ సభ (అఫ్జల్‌గంజ్), గురుద్వారా సాహెబ్ (సికింద్రాబాద్) ప్రబంధక కమిటీ లు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రకాశ్ ఉత్సవ్ పేరిట నవంబర్ 1 నుంచి 5 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు... ప్రబంధక కమిటీ అధ్యక్షులు సత్విందర్ సింగ్ బగ్గా, బల్దేవ్ సింగ్ బగ్గా, హర్ పీతం సింగ్ గులాటి, జస్పాల్ సింగ్ లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం, అఫ్జల్ గంజ్ లోని అశోక్ బజార్ గురు ద్వార్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... వేడుకలకు సంబంధించిన కర పత్రాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నవంబర్ 1న సికింద్రాబాద్ గురుద్వారా సాహెబ్ నుండి... నవంబర్ 3న అఫ్జల్‌గంజ్ గురుద్వారా శ్రీ గురు సింగ్ సభ నుండి... రంగురంగుల నగర కీర్తనలు (పవిత్ర ఊరేగింపులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక వాహనంలో మత గ్రంథం గురు గ్రంథ్ సాహిబ్ ని ఊరేగించనున్నట్లు వెల్లడించారు. ఈ ఊరేగింపుల్లో సంప్రదాయ విన్యాసాలైన కత్తి, కర్రసాముల, గుట్కా విన్యాసాలతో పాటు... పంజాబ్ నుంచి మార్షల్ ఆర్ట్స్ కళాకారులు, పంజ్ ప్యారాలు, శాబాద్ కీర్తనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని పేర్కొన్నారు. విశాల్ దివాన్ ఉత్సవ్ వేడుక నవంబర్ 5న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతుందన్నారు. సుమారు 25,000 మందికి పైగా భక్తులు పాల్గొంటారని... దేశ, విదేశాల నుండి ప్రసిద్ధ రాగి జాతాలు గురుబానీ కీర్తనలు పఠిస్తారని తెలిపారు. అదే విధంగా నవంబర్ 4న సికింద్రాబాద్ గురుద్వారాలో, నవంబర్ 5న అఫ్జల్‌గంజ్ గురుద్వారాలో రాత్రి కీర్తనలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ జగన్మోహన్ సింగ్, జోగేంద్ర సింగ్ ముజ్రల్, బచన్ సింగ్ లతో పాటు పెద్ద సంఖ్యలో సిక్కు సోదరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి శూన్యం

### టిపిసిసి ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



హైదరాబాద్ అక్టోబర్ 28: మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని టిపిసిసి ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు. రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీలకు రూ.2,780కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మంగళవారం బర్కతప్పురలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రమంతా ఉన్న పట్టణాలను 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారని ఆయన తెలిపారు. పట్టణాభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పన, కాలుష్య నియంత్రణ, పౌర సేవలు మెరుగురచడం వంటి వాటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు. అదనంగా గ్రామ పంచాయతీలు విలీనమైన మున్సిపాలిటీలకు రూ.20 కోట్లు, పాత మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు, కొత్తగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, ప్రధాన కూడళ్ళ అభివృద్ధి, పార్కుల సుందరీకరణ వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఎంబీఏ విద్యార్థికి బివివి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

దంతాలపల్లి అక్టోబర్ 28(వాయిస్ టుడే): దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం రోజున గ్రామ విద్యార్థిని కలువల. దీనీషా ఎంబీఏ, తండ్రి రమణ ల కు, మాజీ సర్పంచ్ జలగం నరేందర్ గౌడ్ విజ్ఞప్తి మేరకు, బివివి చారిటబుల్ ట్రస్ట్ వారు బొజ్జ బిక్షమయ్య, బొజ్జ రవి కిరణ్,బొజ్జ క్రాంతి కిరణ్ ద్వారా ఆర్థిక చేయూతగా 5000 రూపాయలు,నరేందర్ గౌడ్ చేతుల మీదుగా అందించడం,జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బివివి చారిటబుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జలగం పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఆర్.శ్రీనివాసరెడ్డికి పీహెచ్ డీ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్, సీరం అల్బుమిన్, డీఎన్ఏల పరస్పర చర్యపై'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన జీవసంబంధమైన స్థూల అణువులతో బెంజోథియాజోల్ అనలాగ్ ల పరమాణు పరస్పర చర్యలను అర్థం చేసుకోవడానికి విలువైన సహకారాన్ని అందిస్తోంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ కేతన్ సాహూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ రెడ్డి అధ్యయనం రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్ ద్వారా డీఎన్ఏ, హ్యూమన్ సీరం అల్బుమిన్ (హెచ్ఎస్ఏ)లో ప్రేరేపించిన బైండింగ్ లక్షణాలు, థర్మోడైనమిక్ పారామితులు, నిర్మాణాత్మక మార్పులను అన్వేషించినట్టు తెలియజేశారు. మాలిక్యులర్ డాకింగ్ సిమ్యులేషన్ ల ద్వారా ప్రయోగాత్మక పరిశీలనలకు మరింత మద్దతు లభించింది. ఈ పరిశోధన ఫలితాలు హేతుబద్ధమైన ఔషధ రూపకల్పన, ఔషధ పంపిణీ వ్యవస్థలు, మెరుగైన జీవసంబంధ కార్యకలాపాలతో కొత్త హైబ్రిడ్ ఉత్పన్నాల అభివృద్ధిలో సంభావ్య అనువర్తనాలను కలిగి ఉన్నాయి. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయం: మిద్దెల జితేందర్

## 7 డివిజన్లకు సేవాదళ్ ఇన్‌చార్జ్‌లు నియామకం

వాయిస్ టుడే ఎ హైదరాబాద్, అక్టోబర్ 29: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ తెలిపారు. మంగళవారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని 7 డివిజన్లకు సేవాదళ్ ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు ప్రకటించారు.




**నియమితుల వివరాలు**

యూసుఫ్‌గూడా డివిజన్ ఇన్‌చార్జ్: మహమ్మద్ వాజిద్ మైక్ కో ఇన్‌చార్జ్: రామలీల

రహమత్ నగర్ డివిజన్ ఇన్‌చార్జ్: ఎం. వాజిద్ పాషా

కో ఇన్‌చార్జ్: ఏ. సునీత

సోమాజిగూడ డివిజన్ ఇన్‌చార్జ్: పిట్ల బాలరాజ్

కో ఇన్‌చార్జ్: కె. శకుంతల రెడ్డి

షేక్‌పేట్ డివిజన్ ఇన్‌చార్జ్: వెంకట సురేష్ కరణం

వెంగళరావు నగర్ డివిజన్ ఇన్‌చార్జ్: సాండ్వాకర్ ప్రకాష్

బోరబండ డివిజన్ ఇన్‌చార్జ్: అబూబకర్ సిద్ధిక్

ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జ్: మొహమ్మద్ ఇష్తాఖార్ అలీ

ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా బండి సురేందర్, కో-కోఆర్డినేటర్‌గా దయ్యం శేఖర్ నియమితులయ్యారు.

**కాంగ్రెస్ సేవాదళ్ సమన్వయ కసరత్తు**

మిద్దెల జితేందర్ మాట్లాడుతూ.. ఈ నియమితులు ప్రతి డివిజన్‌లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమన్వయం చేసుకుంటూ ప్రచార కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చిన విధానం ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా గత పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, అవినీతి విషయాలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సేవాదళ్ నాయకులు కోరనున్నారని తెలిపారు.

**నవీన్ యాదవ్ విజయంపై నమ్మకం**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కనీసం 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మిద్దెల జితేందర్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ అభివృద్ధి దిశలో విశ్వాసం వ్యక్తం చేశారని, ఈ ఉపఎన్నిక రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల ప్రజా నమ్మకానికి పరీక్షగా నిలుస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ సేవాదళ్ బలమైన స్థాయిలో సమన్వయం ప్రారంభించగా, జితేందర్ వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి.

## గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి

**ఓ నెగటివ్ రక్తాన్ని 67 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి**

**రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి**

**బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



కరీంనగర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే): ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని,ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత,న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని,అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్య%శీ%గా ఉంటామని,అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు.రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు,న్యాయవాదులు,40వ డివిజన్ వాస్తవ్యులు అభినందించారు.

## పుస్తె మట్టెలు పంపిణి చేసిన కరీంనగర్ ఆర్యవైశ్య నేతలు



కరీంనగర్, అక్టోబర్ 28(వాయిస్ టుడే): వీణ వంక మండలం బొంతు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన అమ్మాయి నవ్య వివాహం నవంబర్ 1 తేదీన నిశ్చయించడం కావడంతో,ఆ నిరుపేద నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం చేయడానికి కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య నేతలు ముందుకు వచ్చారు.కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ దాతల సహకారంతో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో పెళ్లికూతురుకి చీర, పుస్తె మట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తామని తెలిపారు,మమ్మల్ని ప్రోత్సాహస్తూ సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, బొడ్ల శ్రీరాములు, తిరుపతి,అలెంకి సంతోష్ రాజ్,సంతోష్,కిరణ్ కుమార్, అమ్మాయి బంధువులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే):స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది.26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సును అందజేసింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులకు కలిసి ప్రయాణించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు.ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిమాట్లాడుతూ కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని,40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు.ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి,బోర్డు డైరెక్టర్ తిరుమల,ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.వెంకటయ్య,ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య మహిళ,ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు.గర్భిణీలకు 4 ఏ.ఎన్.సి వైద్య పరీక్షల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వారికి కచ్చితంగా నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు అయ్యేలా చూడాలని తెలిపారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఉన్నారు.

## ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే)బీ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు.ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432,లోగోకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాసరావు,ఆర్డీవో మహేశ్వర్,జెడ్పీ సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బహుమతి గ్రహీతలకు అభినందన

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28 : హైద్రాబాద్‌లో ఇటీవల నిర్వహించిన భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయి' జతీయ బృంద గీతాల పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన వరంగల్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో మంగళ వారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యారులందరూ హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఓరుగల్లు బివిపి శాఖ అధ్యక్షులు డా సుధీర్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చినట్లు పేర్కొన్నా రు. అలాగే ప్రతి విద్యార్థి చదువుతో పాటు, తమకు నచ్చిన రంగంలో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి వి పి కార్యదర్శి కె. సత్యనారాయణ, కోశాధికారి బి. వెంకట్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఎ. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి కోచ్ కుంట రాజ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రీజినల్ ఫోక్ రూరల్ విభాగం లో, ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులందరికి ఝులందరినీ శాలువా కప్పి, మెమెంటోతో సత్కరించారు.



## మాజీమంత్రిని ఓదార్చిన వినయ్ భాస్కర్

### హరీష్ రావుకు పితృ వియోగం

హనుమకొండ, వాయిస్ టుడే: మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకులు తన్నీరు హరీష్ రావును మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఓదార్చారు.హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వినయ్ భాస్కర్ హైదరాబాద్ కోకాపేట లోగల క్రిన్స్ విల్లాస్ లోని హరీష్ రావు ఇంటికి వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం హరీష్ రావు, ఆయన కుటుంబ సభ్యులను వినయ్ భాస్కర్ ఓదార్చారు.



## ఎన్ టి పి సి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ బి ఎం ఎస్ గెలుపు

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 28 (వాయిస్ టుడే) గోదావరిఖని: సెప్టెంబర్ 25 ఎన్టిపిసి లో,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎలక్షన్ లో జరిగాయి. ఇందులో భాగంగా బిఎంఎస్ విజయం సాధించింది. గెలుపును పురస్కరించుకొని ఎన్ టి పి సి రిటైర్డ్ ఎంప్లాయ్ శ్రీ గన్న మల్లేశం బిఎంఎస్ లో విజయం సాధించిన వారిని మరియు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు భాస్కరరెడ్డి ప్రెసిడెంట్, సాగర్రాజు జనరల్ సెక్రటరీ,చల్లాసత్యనారాయణ, రంజిత్,మహేష్,సతీష్ తదితరలను వారి స్వగృహం విలేజ్ రామగుండం పాముల పేటకు ఆహ్వానించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్,విశిష్ట అతిథులుగా Rt. టీచర్ ఎల్.రాజయ్య పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో బాణయ్య,బీఎంఎస్ నాయకులు, ఎయిర్టెల్ సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక



కరీంనగర్, అక్టోబర్ 28(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినంద సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని క్రీడా రంగాలలో నైపుణ్యం వచ్చే విధంగా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడంతో పాటు సరైన శిక్షణ అన్ని వేళల్లోవిజేతలుగా ఉంటారని చెప్పారు.క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నామని,వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 చెస్ పోటీలలో శివస్,అండర్ 17 విభాగంలో పి.విశ్వంత్,వి.అభిరామ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకుఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.ఎంపికైన సందర్భంగా విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి రానున్న రోజుల్లో నిర్వహించేటువంటి రాష్ట్రస్థాయి పోటీలలోను జయకేతనం ఎగరవేయాలని మరి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

**ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలి**

**ప్రజా భవన్లో వినతి పత్రం ఇచ్చిన ప్రథమ చికిత్స వైద్యులు**



కరీంనగర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే): గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తున్న ఆర్ ఎం పి,పి ఎం పి,ప్రథమ చికిత్స వైద్యులపై ఇటీవల టీజీఎంసి సభ్యులు దాడులు చేయడాన్ని ఆపాలని వారికి శిక్షణలు ఇచ్చి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ లోని ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్లో ప్రజా భవన్ ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి ప్రథమ చికిత్స వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద వేణుగోపాల్ గౌడ్, ప్రథమ చికిత్స వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొమ్ము గణేష్ లు కలసి స్వయంగా వినతి పత్రం అందజేసి పరిస్థితిని వివరించగా మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎండార్స్ చేసి ఆన్ లైన్ చేపించి పంపించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుండి గ్రామీణ పేద ప్రజలకు అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల మధ్యలో మమేకమై ఉంటున్నామని, రాత్రి, పగలు అనే తేడా లేకుండా చలికి,వానకు ఎలాంటి పరిస్థితుల్లోనైనా రోగులకు ప్రథమ చికిత్స వైద్యం అందించి తప్పనిసరి పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం సంబంధిత ప్రభుత్వ హాస్పిటల్ కు కానీ లేదా పేషెంట్ల అభిప్రాయం మేరకు క్వాలీఫైడ్ డాక్టర్ ల వద్దకు పంపించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇస్తామని 429 జీవో ప్రకారము కొంత కాలం శిక్షణలు ఇచ్చారని గుర్తు చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యులకు శిక్షణలు ఇచ్చి,టీజీఎంసి సభ్యుల దాడులు ఆపి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రజా భవన్ ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి పూర్తి వివరాలు విని గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స వైద్యం అందించేది గ్రామీణ వైద్యులేనని మీ కోరిక న్యాయబద్ధమైనదేనని భావించి మీరు లేకపోతే గ్రామాల్లో ప్రథమ చికిత్స వైద్యం అందకుండా పోతుందని భావించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వెంటనే సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. వెంటనే స్పందించి మా వినతి పత్రం స్వీకరించిన డాక్టర్ జి.చిన్నారెడ్డికి మరియు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

**ఆరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 28: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు.మండలంలోని దుండ్రపల్లి, అనంతపల్లి, మల్కాపూర్, స్తంభంపల్లి, రత్నంపేట ,దేశ యిపల్లి గ్రామాలలో సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో ఐకెపి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం చైర్మన్ ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు.దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు ఏనుగుల కనకయ్య, కొమ్మనబోయిన సువిన్ యాదవ్, బోయిని పరశు రాములు, తదితరులు పాల్గొన్నారు.



## జాగృతి అధ్యక్షురాలు కరీంనగర్ పర్యటన ఖరారు

కరీంనగర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే): ఈనెల 31 వచ్చేనెల 1వ తేదీన కవిత కరీంనగర్ కు రాబోతున్నారు అని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ముందుగా హుజురాబాద్, మానకొండూరు చొప్పదండిలో పర్యటించి కరీంనగర్ లో నైట్ హాల్ట్ చేస్తారు.తర్వాత రోజు అనేక రంగాల నిష్ణాతులు అయిన వ్యక్తులతో సమావేశం అవుతారు.తాను ఏ సందర్భంలో నిర్ణయం తీసుకోవలసి వచ్చిందో చెపుతారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం విషయంలో గాని పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టాలని గాని బీసీ రిజర్వేషన్ ల విషయంలో గానీ,బీసీ డిక్లరేషన్ గురించి 72 కులాలతో కలిసి సమావేశం పెట్టీ కార్యాచరణ చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే బిల్లు పెట్టడం జి.ఓ తేవడం జరిగింది.కాబట్టి సామాజిక తెలంగాణ కోసం అన్ని వర్గాలకు న్యాయం చేయడానికి కవిత పర్యటన విజయవంతం చెయ్యాలి అని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కవిత పర్యటన సందర్భంగా ఇక్కడున్న అందరూ మేధావులు విద్యావంతులు డాక్టర్లు మొదలగు వారందరినీ కలవనున్నారు.అందరిని కలిసి తగు సలహాలు సూచనలు తీసుకొని జాగృతిని బలోపేతం చేయనున్నారు.42 శాతం రిజర్వేషన్ లలో కదలిక రావడానికి కారణం కవిత.కాబట్టి జాగృతితో కలిసి పని చెయ్యడానికి చాలా మంది ముందుకు వస్తున్నారు మమ్ములను సంప్రదిస్తున్నారు అన్నారు.

## కరీంనగర్ వాసి శ్రీనివాస్ రావు శీలం నటనకు బంగారు నంది అవార్డు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 28: కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన శీలం శ్రీనివాసరావుకు యూట్యూబ్ లో మంచి నటన కనబరిచినందుకు నంది అవార్డును అందుకున్నాడు. ఆదివారము శ్రీ సత్య సాయి నిగమం బంజారాహిల్స్ హైదరాబాదులో స్వాతి ఆర్ట్ క్రియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సినిమా మరియు %ుఎ% యూట్యూబ్ కళాకారులకు అవార్డుల ప్రధానం జరిగింది.

ఇందులో కరీంనగర్ కు చెందిన శీలం శ్రీనివాస్ రావు పలు చిత్రాలలో నటించిన నటనను గుర్తించి బంగారు నంది అవార్డు ప్రకటించారు. కార్యక్రమంలో దర్శక నిర్మాత శ్రీ రేలంగి నరసింహారావు. సినీ దర్శకులు పసుపునూరి శ్రీనివాస్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ మరియు అవార్డుల నిర్వాహకులు కేవై గిరిరాజు లు సత్కరించి బంగారు నంది అవార్డును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆయనతో పాటు కరీంనగర్ సినిమా సీరియల్ సీనియర్ నటుడు శ్రీ శీలం శ్రీనివాస్ రావు (SVRAO శీలం). మరియు సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ శ్రీరామోజు అశోక్ మరియు సీనియర్ నటుడు అశోక్ కుమార్ మరియు ఎంతో మంది పేద సినీ టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు గాను స్వాతి ఆటో క్రియేషన్ సంస్థ అధినేత కేవై గిరిరాజు కు, వరాల దేవయ్య, శ్రీరామోజు అశోక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బదిలీపై వెళ్లిన ఏఎస్ఐని ఘనంగా సన్మానించిన ఎస్సై రమాకాంత్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 28: బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ఐ విధులు నిర్వహించిన ఆర్ మల్లేష్ బదిలీపై బోయినపల్లి పోలీస్ స్టేషన్ నుండి కరీంనగర్ కమిషనరేట్ కు వెళ్ళగా ఎ ఎస్ఐ మల్లేష్ ను ఎస్ఐ రమాకాంత్ రమాకాంత్ శాలువతో సన్మానించి ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్ రమాకాంత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## జవహర్‌నగర్ పోస్టాఫీస్ తరలింపును వెంటనే రద్దు చేయాలి

**మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్**

కరీంనగర్,అక్టోబర్ 28(వాయిస్ టుడే): కరీంనగర్ స్మార్ట్‌సిటీలోని జవహర్‌నగర్ సబ్ పోస్టాఫీస్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కొణారావుపేట మండలానికి తరలించే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ మేయర్,అడ్వకేట్ శ్రీ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు.గత 55 ఏళ్లుగా జవహర్‌నగర్ పోస్టాఫీస్ స్థానిక ప్రజలకు విశ్వసనీయ సేవలు అందిస్తోందని,సీనియర్ సిటిజన్లు, పదవీ విరమణ ఉద్యోగులు,చిన్న వ్యాపారులు, మహిళా డిపాజిటర్లు వంటి వేలాదిమంది ఈ పోస్టాఫీస్‌పై ఆధారపడి ఉన్నారని ఆయన తెలిపారు."ఇప్పుడు ఈ పోస్టాఫీస్‌ను 55 కిలోమీటర్ల దూరంలోని కొణారావుపేట మండలానికి తరలించడం ప్రజలకు పెద్ద ఇబ్బందిగా మారుతుంది. కరీంనగర్ స్మార్ట్ సిటీ మధ్యభాగంలో ఉన్న ఈ శాఖను తొలగించడం వల్ల సీనియర్ సిటిజన్లు మరియు వృద్ధులు ఆర్థిక లావాదేవీలకు తరచుగా రావలసి ఉంటుంది,వారికి తీవ్ర అసౌకర్యం తలెత్తుతుంది" అని ఆయన వివరించారు.స్మార్ట్ సిటీ విస్తరిస్తూ చింతకుంట, విద్యానగర్, రెకుర్తి, తీగలగుట్టపల్లి వరకు పొడుగుచెందిందని,ఈ పరిస్థితిలో కొత్త పోస్టాఫీసులు ఏర్పాటు చేయడం సరైన దిశ,కానీ పాత శాఖను తరలించడం ప్రజా హితానికి వ్యతిరేకం అన్నారు.కేంద్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విషయంపై తక్షణ జోక్యం చేసి తరలింపు ప్రతిపాదనను రద్దు చేయాలని ఆయన విన్నవించారు. "జవహర్‌నగర్ పోస్టాఫీస్‌ను శతవాహన యూనివర్సిటీ, విద్యానగర్,రెకుర్తి లేదా తీగలగుట్టపల్లి ప్రాంతాల్లో తాజాగా కొనసాగిస్తే ప్రజలకు సౌకర్యం కలుగుతుంది"అని మాజీ మేయర్ సూచించారు.



## జగద్గురుల ఆశీస్సులతో వేములవాడ ఆలయ అభివృద్ధికి నూతన దశ

**సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి నిదర్శనం వేములవాడ రాజన్న ఆలయం..!!**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28: హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం పొందారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి మరియు ఆదిశంకరాచార్యుల ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. "ధర్మ విజయ యాత్ర" లో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు.ముఖ్యంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, యాత్రికుల సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల మెరుగుదల, దివ్యక్షేత్ర పునరుద్ధరణ ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని వేములవాడ ఆలయ అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటు మరియు జరుగుతున్న పనుల పురోగతిని స్వామివారికి వివరించారు. జగద్గురుల ఆశీస్సులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మరింత వైభవంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలి

**అలాగే ఖరీదు చేసిన ధాన్యం బిల్లులు వెంటనే విడుదల చేయాలి.**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



మాడుగులపల్లి అక్టోబర్ 28 (వాయిస్ టుడే): నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాలు వానా కాలం సీజన్ కు సంబంధించి 336 ధాన్యం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలిని జిల్లా యంత్రాంగం నిర్ణయించినప్పటికీ కేవలం 186 కేంద్రాలను మాత్రమే ధాన్యపు కేంద్రాలను ప్రారంభించారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఐకేపీ సెంటర్ ను సందర్శించి ధాన్యన్ని పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ దీని కారణంగా రైతులు తీసుక వచ్చిన ధాన్యం తొందరగా కొనుగోలు చేయడానికి ఆలస్యం అవుతున్నటువంటి పరిస్థితి ఉన్నది దానితోపాటు కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతాంగానికి నిధులు ఇవ్వలేని పరిస్థితి కూడా ఉన్నది అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మిగిలిన కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే బిల్లులు చెల్లించాలి అన్నారు అలాగే జిల్లాలో వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినటువంటి ధాన్యం తడిసి మొలకలెత్తిన పరిస్థితి కనిపిస్తూ ఉన్నది మొలకొచ్చిన ధాన్యం తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలి అలాగే రైతులు ఈ వాతావరణం దృష్టిలో పెట్టుకొని ఆరబెట్టలేక డ్రైయర్ ద్వారా ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అని అన్నారు కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మండల కార్యదర్శి శ్రీనివాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం దండంపల్లి సత్తయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్ వెంకటాచారి సిఐటియు నాయకులు భీమ గాని గణేష్ రైతులు మాధవరెడ్డి యాదయ్య జానయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.



## దర్గాను తొలగించిన తరువాతనే కోటిలింగాలను జరపాలి: బిజెపి

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కోటి లింగాల ను అక్కడి నుండి మార్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నవి. వాటిని జరపకుండా కోటి లింగాల ను జరపాలని ప్రయత్నం చేస్తున్నారు. దీనివలన హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి. కనుక ముందుగా దర్గా ను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఇంచార్జ్ కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి, జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు, కోడె రమేష్, బాలాజీ ,రాపెల్లి శ్రీధర్, బురుగుపల్లి పరమేష్ సౌల క్రాంతి ,బిజెపి సీనియర్ నాయకులు గజ బింకర్ చందు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణ ధానంతో సమానం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం**



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## కారు టాటా ఏసీ ఢీ కొన్న ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలు!

**సకాలంలో స్పందించిన చందుర్తి, రుద్రంగి ప్రాంతాల అంబులెన్సులు**

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28బీ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మాల్యాల కట్టలింగంపేట మధ్య జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి 1:10 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్వర్ణగిరి నుంచి తిరుగు ప్రయాణంలో రుద్రంగికి చెందిన వారి టాటా ఏస్ వాహనం కారు రెండు ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. రుద్రంగి గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు యాత్ర ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో రాత్రిపూట మబ్బులు కమ్మిన వాతావరణంలో మాల్యాల, కట్టలింగంపేట మధ్య టాటా ఏస్, కారు రెండు వాహనాలు ఢీ కొట్టుకున్నాయి.ఈ ఢీకొన్న ప్రభావంతో వాహనంలో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో సహా 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. డ్రైవర్ రాజు (30, కాలు విరిగింది) ఇతను కాలు విరగడంతో తీవ్ర గాయాలయ్యాయి. లచ్చినర్సవ్వ (58) ఢీకొన్న ధాటికి ముఖం పగిలి తీవ్ర రక్తస్రావమైంది. లక్ష్మి (40), బి. ప్రవీణ్ (27), ఎం. దేవాలక్ష్మి (45), బి. రత్నమ్మ (40), ఇంకా మరో 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులందరూ రుద్రంగి గ్రామ నివాసితులుగా గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరిగినా, సమాచారం అందిన వెంటనే చందుర్తి, రుద్రంగి ప్రాంతాల నుంచి అంబులెన్సులు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్‌లు తోట నరేందర్, చాణక్య, మరియు ఈఎంటీ గణేష్ నాయక్ గాయపడిన వారికి హుటాహుటిన ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాత్రి సమయం కావడం వల్ల సహాయ చర్యలు మరింత జాగ్రత్తగా చేపట్టాల్సి వచ్చింది.



## రైతులను ఇన్సూరెన్స్ కంపెనీలు ఆదుకోవాలి

వేములపల్లి అక్టోబర్ 28 (వాయిస్ టుడే): రైతులను ఇన్సూరెన్స్ కంపెనీలు ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పాదురి శేసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంవేములపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాధురు శశిధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం పొలాలు నాటు వేసిన తర్వాత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తోటి సమయానికి యూరియా సరఫరా చేయలేకపోవడంలో విఫలమైనందున, రైతు విషయానికొస్తే బ్యాంకర్లు కూడా రుణాలు ఇచ్చే సందర్భంలో ఇన్సూరెన్స్ ని కేటాయించుకుంటున్నారు,ఒకవైపు రైతులకు సమయానికి యూరియా సరఫరా చేయలేక నకిలీ పురుగుమందులతోటి నానా తిప్పలు పడినా బ్యాంకర్లు కూడా పంట రుణం మంజూరు చేసేటప్పుడు ఇన్సూరెన్స్ కేటాయించుకుంటున్నారు ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలు రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి కానీ ఆ ఇన్సూరెన్స్ ఉసే లేకుండా పోతుంది ఇన్సూరెన్స్ ల పేర్లతోటి రైతాంగానికి ఇవ్వకుండా కోట్లాది రూపాయలు ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు,తడిసిన ధాన్యం పేరుతోటి క్రిమిసంహారక మందుల తో పాటుగా మేమేం తక్కువ కాదని ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా రైతుల దగ్గర తోచుకుంటున్నాయి అని అన్నారు,ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా రైతుల దగ్గర కేటాయించుకున్న సొమ్ముని వాస్తవంగా ఎవరైతే రైతులు పంట నష్టపోయారో సర్వేనెంబర్ ఆధారంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సహాయాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చల్లబొట్ల ప్రణీత్ రెడ్డి వడ్డేగాని సైదులు అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిపిఎం నాయకులు పుట్ట రేణయ్య దీకొండ భూపాల్ వెంకటేశ్వర్లు బిక్షం పాల్గొన్నారు.

## సాగర్‌లో మొంథా తుపాను ప్రభావం

నాగార్జునసాగర్ అక్టోబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి: మొంథా తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ,ఒడిశాలపై కూడా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికా రులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పట్టణంలో మొంథా తుపాను ప్రభావం నెలకొంది,నాగార్జునసాగర్ లో సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు స్తంభవించింది పట్టణంలో ఓ మోస్తారుగా చినుకులు ఈదురు గాలులు వేస్తున్నాయి మంగళ వారం,ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తిగా తుఫాను ప్రభావం కొనసాగు తుంది,తుఫాను ప్రభావం ఇంకా కొనసాగే అవకాశం ఉంది కాబట్టి పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప లేకుంటే బయటకు రావడం లేదు.

చలిగాలులు తుఫాన్ ప్రభావంతో నందికొండ మున్సిపాలిటీలో వాతావరణ చల్లబడటంతో చలిగాలితో కూడిన వర్షం వస్తున్నటువంటి ప్రజలు బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు అవసరం ఉంటే తప్ప లేకుంటే బయట కూడా రావడం లేదు. రోడ్లన్నీ కూడా నిర్మానుషంగానే కనిపిస్తున్నాయి



## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం భూషణ్రావుపేట గ్రామానికి చెందిన తరి మనోహర్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణబీ వేములవాడ**

**దర్గా-కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలిబీప్రతాపరామకృష్ణ డిమాండ్**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28 : రాజన్న సిరిసిల్ల జిల్లా రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, “మేము



వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు.

కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు.దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖలా?” అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ, “పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.

వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు.

భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు.ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని. ప్రతాపరామకృష్ణ, హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు. రాపెల్లి శ్రీధర్ రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి ,బిల్లా కృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్,అశోక్ కటకం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## “కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం”

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: మంగళవారం న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఎస్‌ఓటు జిఎం జీవి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఉమాయిన్, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ , జి. సీత రామరాజు, టి. నాగార్జున పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డిజిఎం (ఈ %డ% ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి అజ్మీరా. శ్రీనివాస్, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, రాధా నాగభూషణం, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తికి జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: అన్నపురెడ్డి మండలం బుచ్చన్నపేట గ్రామానికి చెందిన టి .వెంకటేశ్వర్లు 2022 అక్టోబర్ 30 న తన ఫిర్యాదులో తన కూతురైన తన మైనరు కూతురిపై అన్నపురెడ్డి పల్లె మండలం మర్రిగూడ ము చెందిన కాకా వీర రాఘవులు 24/10/2022 న తన ప్రత్తి చేనులో శారీరకంగా వంచన చేస్తుండగ చుట్టుపక్కల పత్తి చేనులో వారు అడ్డుకొని, మర్రి గూడెం పెద్ద మనిషికి చెప్పి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని అక్కడ విచారణ జరగలేదని తన మైనర్ కూతురు తీవ్ర మనస్థాపం చెంది 29 అక్టోబర్ 2022 న పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నదని, అన్నపురెడ్డి పల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ జి .పుల్లారావు కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ జే. వసంత కుమార్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు.కోర్టులో 17 మంది సాక్షుల విచారించిన అనంతరం కాక వీర రాఘవులు పై నేరం ఋజువు కాగా ఒక సంవత్సరం జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు .అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య కోటిలైజర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. బి . కిషోర్ లు సహకరించారు.

## పోస్టల్ సేవలు వినియోగదారులకుఅందుబాటులో

**పైలాన్ పాత పోస్ట్ ఆఫీస్ భవనంలోనే**

**సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలు : సబ్ పోస్ట్ మాస్టర్ రవీందర్ రెడ్డి**



నాగార్జునసాగర్ అక్టోబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి : పైలాన్ కాలనీలోని సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలను గాంధీ బజారులోని పాత పోస్ట్ ఆఫీస్ భవనంలో కి మార్చి వినియోగదారులకు సబ్ పోస్ట్ ఆఫీస్ సేవల అందుబాటులోకి తీసుకువచ్చినట్లుగా సబ్ పోస్ట్మాస్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు జన్కో కాలనీలో పవర్ హౌస్ సబ్ పోస్ట్ఆఫీస్ ను వినియోగదారుల సౌకర్యార్థం గాంధీ బజార్ లోని పాత పోస్ట్ ఆఫీస్ భవనంలోకి మార్చి వినియోగదారులకు పోస్టల్ సేవలు అన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు గత వారం రోజుల నుండి ఈ సేవలు అన్ని కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంచారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలు మొత్తం కూడా ప్రజలకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పోస్టల్ సిబ్బంది తెలిపారు వినియోగదారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని పోస్టల్ సిబ్బంది కోరుతున్నారు

**పాత భవనంలోనే సబ్ పోస్ట్ ఆఫీస్ సేవలు: సబ్ పోస్ట్ మాస్టర్ రవీందర్ రెడ్డి**

పైలాన్ గాంధీ బజార్ లోని పోస్ట్ ఆఫీస్ పాత భవనంలోకి జెన్కో కాలనీలోని సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో మార్చడం జరిగిందని ఇకనుండి గాంధీ బజార్ లోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలోనే వినియోగదారులకు అన్ని సేవలు అందించబడతాయని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని రవీందర్ రెడ్డి తెలిపారు వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

(జడ్చర్ల)నవాబు పేట్ మండల కేంద్రంలో కురివినిశెట్టి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు బోనం అలంకరణలతో బ్యాండ్ బాజాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దారకొండ శివకుమార్, చిన్నయ్య, చంద్రశేఖర్, మంత నరసింహులు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.






## డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అగ్రిటేషన్ కార్డులు ఇవ్వాలి

**ప్రజాభవన్‌లో వినతి అందజేత**

మహబూబ్ నగర్ జిల్లా, అక్టోబర్ 27 : మహబూబ్ నగర్‌బీ హైదరాబాద్ డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ మంగళవారం ప్రజాభవన్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపై ప్రజాభవన్ ఇన్చార్జి చిన్నారెడ్డి. మరియు అధికారిని దివ్యను కలసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని. తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.దీనిపై వారు స్పందించి సమాచార శాఖ కమిషనర్ కు ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కలిగోట సూరమ్మ చెరువు ప్రాజెక్టులో మరో ముందడుగు

**మొన్న భూ సేకరణకు 10 కోట్లు నిధులు,నేడు 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కుడి కాలువ ఏడమ కాలువ నిర్మాణానికి మార్గం సుగుమం**



వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కలికోట సూరామ్మ చెరువు ప్రాజెక్టు లో మరో ముందడుగు పడిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పేర్కొన్నారు.. కళికోట సూరమ్మ చెరువు కూడి ఎడమ కాలువ నిర్మాణం భూ సేకరణ కోసం ప్రభుత్వం గత నెలలో 10 కోట్ల నిదులను మంజూరు చేయగా సోమవారం 35 కోట్ల 50 లక్షల నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నిర్మాణం చేయవలసిందిగా అనేక ఆందోళనలు చేసిన విషయం విధితమే... నేడూ ఎమ్మెల్యేగా గెలిచాక సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనుల శరవేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ హోదాలో ప్రాజెక్టు సందర్శించి అధికారంలోకి రాగానే ప్రాజెక్టును పూర్తి చేస్తానని తెలిపారు.. ప్రస్తుతము నీటిపారుదల శాఖ మంత్రి గతంలో రుద్రంగి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు...ఇచ్చిన మాటకు అనుగుణంగా నేడు భూసేకరణకు 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరి చేయడం జరిగింది.. 45 కోట్ల 50 లక్షలతో కుడి ఎడమ కాలువ నిర్మాణానికి భూసేకరణ చేయడం వల్ల ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా కొనసాగడంతో పాటు కుడి ఎడమ కాలువల నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 29 అక్టోబరు 2025

# ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రమంత్రి బండి సంజయ్ చేయూత

## కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేయూతగా నిలిచారు. గతంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతనమైన పరికరాలను మంజూరు చేయాలని బిజెపి నాయకులు బండి సంజయ్ ని కోరగా ఇప్పుడున్న ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు ఒకటిన్నర కోటి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఫండ్స్ ద్వారా హుస్నాబాద్ ప్రాంతం పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొని రావడం కోసం మెరుగైన వైద్య పరికరాలను మంజూరు చేశారని అన్నారు. ఈ సి జి మిషన్, అల్ట్రాసౌండ్ మల్టీ పారామీటర్ ఆటో ఆటో క్లవీ, దయాతెరఫీ, అనస్థిష వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ రికవరీ, త్రీ సీట్ చైర్స్, %జుచీ% హెడ్లైట్. మొదలగునవి మంజూరు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా రూములలో ఫిట్టింగ్ చేస్తున్నారు. ఈ పరికరాలు అందుబాటులోకి వారం రోజులలో వస్తాయని బిజెపి హుస్నాబాద్ పట్టణ నాయకులు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు చెక్క బండి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి %దీజీవీ% పెందోట భూశంకర చారి, ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి, డ్యూటీ డాక్టర్ జయంత్, సులిగే కుమార్, కక్కర్ల మల్లికార్జున్, కనకట్ల కిషన్, పిట్టల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై చర్యలు

## మద్యం సేవించి రెండవసారి వాహనం నడుపుతూ పట్టుపడితే 15 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది

## జరిమానా డబ్బులు కట్టని వారికి, జైలు శిక్ష విధించడం జరుగుతుంది

## ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండదు

## హుస్నాబాద్ ఏసీపి యస్. సదానందం



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఏసీ పి కార్యాలయంలోహుస్నాబాద్ ఏసీపి సదానందం, మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 10 వేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం, రెండవసారి మద్యం సేవించి వాహనం నడిపే వారిపై 15 వేల రూపాయల జరిమానా, కట్టని వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు, మరియు మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు, తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మరియు సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి. పై నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి వ్యవసాయ అధికారి: సరిత

## భారీ వర్షాల నేపథ్యంలో రైతులకు సూచనలు



ముదిగొండ మండలం అక్టోబర్ 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఈ నెల 28 నుండి 31 వరకు కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందిని అందువల్ల రైతులు అందరూ ఈ సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇప్పటికే విత్తిన రబీ పంటల పొలాల్లో నీరు నిల్వ కాకుండా పంకాలు (డ్రైనేజ్) తీయాలని. నీరు నిల్వ అయితే వెంటనే బయటకు పోయేలా చూడాలని అలాగే ఖరీఫ్ పంటల కోతను వర్షం తగ్గిన తర్వాతే చేయాలని.. రసాయనాల పిచికారీ మరియు ఎరువులు వేయడాన్ని కొన్ని రోజులు వాయిదా వేయాలన్నారు అలాగే మెరుపులు మరియు ఉరుములతో వానలు పడే అవకాశం ఉన్నందున,నీటి చెరువులు, విద్యుత్ స్తంభాలు, వైర్లు దగ్గరికి పోవద్దని తెలిపారు.



# స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అన్ని వసతులు ఉన్నాయి

## ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలి

## స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మరియు ఎం.డి లతో ఎమ్మెల్యే కడియం సమావేశం

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. హన్మకొండ జిల్లాలో తాత్కాలిక ప్రాతిపదికన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు మరియు జాతీయ రహదారి 163కి అనుకోని హన్మకొండ జిల్లా ఉనికిచర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణం పై యూత్ అడ్వాన్స్ మెంట్, టూరిజం కల్చర్ అండ్ స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ మరియు వీసి అండ్ ఎండి స్పోర్ట్స్ అథారిటీ సోని బాలదేవి లతో హైదరాబాద్ లోని సచివాలయం లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ క్రీడాకారులకు ఇండోర్,అవుట్ డోర్ క్రీడా మైదానాలు,ట్రాక్స్,హాస్టల్ వసతికి అవసరమైన మరమ్మత్తులు కూడా పూర్తి చేసినట్లు వెల్లడించారు.కావున ఏ మాత్రం ఆలస్యం చేయకుండా స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించేందుకు ప్రభుత్వ పరమైన అనుమతులు ఇవ్వాలని కోరారు.అలాగే జాతీయ రహదారి 163కి అనుకోని హన్మకొండ జిల్లా ఉనికిచర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం అందుబాటులో ఉందని తెలిపారు.హన్మకొండ జిల్లాలో క్రికెట్ స్టేడియం నిర్మాణం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.క్రికెట్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన జెయేష్ రంజన్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు 14 నవంబర్ 2025 లోపు ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.క్రికెట్ స్టేడియం నిర్మాణానికి హన్మకొండ జిల్లా కలెక్టర్ ను ఫిజుబులిటీ రిపోర్ట్ మరియు స్థల సేకరణ పై నివేదికను అందించాలని ఆదేశించినట్లు ఆ నివేదికలు రాగానే క్రికెట్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# షేక్ కమల్‌కు నియామక పత్రం

విజయవాడ రూరల్, వాయిస్ టుడే, అక్టోబర్ 28: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల కమిటీ రాష్ట్ర కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గం చెందిన షేక్ కమల్ తో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది అనంతరం షేక్ కమల్ ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీలో జాయిన్ అవ్వడం జరిగింది మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలలో నేను భాగస్వామ్యుడు ను అవుతానని అన్నారు కమిటీలో జాయిన్ అయినా షేక్ కమల్ ను ఆజాద్ ముస్లిం కమిటీ నగర కార్యనిర్వహక కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ కార్మిక వర్గానికి చెందిన షేక్ కమల్ మా కమిటీ లో జాయిన్ అవ్వడం చాలా సంతోషకరమైన విషయం ఆయనకు తగిన బాధ్యతలు అప్పజెప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు కమిటీలో ప్రతి ఒక్కరు సేవా భావం కలిగిన మైనార్టీ పెద్దలను మహిళా సోదరీమణులను మైనార్టీ యువతను కమిటీలో జాయిన్ చేసే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సభ్యత్వం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు దీనివలన మరింత మంది మైనార్టీ పేద వర్గానికి సహాయం చేసే దానికి అవకాశం ఉంటుందని అన్నారు 48 నెలల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు పేద మైనార్టీ వర్గాలకు మంచి చేసే ఏకైక కమిటీ అది ఆజాద్ ముస్లిం కమిటీ అని అన్నారు సేవ భావం కలిగిన ప్రతి ఒక్కరు మా కమిటీ లో జాయిన్ అవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, ఆజాద్ ముస్లిం కమిటీ సెంట్రల్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 27: జడ్చర్ల పోలీసులు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ లో చదివే 8వ తరగతి.. మరియు 10 వ తరగతి చదివే విద్యార్థులను జడ్చర్ల స్టేషన్ పోలీసులు ప్రత్యేక బస్సులలో విద్యార్థుల కు సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంతప్ప ఉపాధ్యాయులు జరినాబేగం, తిరుపతిరెడ్డి, కవిత,షర్మిల,జ్యోతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి అండగా నిలిచిన మన్నె జీవన్ రెడ్డి

## లక్ష 35 వేల నగదు ఆర్థిక సాయం చేయూత



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 27 : నిరుపేద విద్యార్థికి పాలమూరు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మన్నె జీవన్ రెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు. మహబూబ్నగర్ రూరల్ మండలం మాచన్ పల్లి తండాకు చెందిన కడావత్ రాజేశ్వరి ఎంతో కష్టపడి చదివి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్ రెడ్డి ఆర్థికంగా చేయూత అందించారు. కళాశాల ఫీజు రూ. లక్ష 35 వేల రూపాయలను ఆన్ లైన్ లో విద్యార్థికి పంపించారు. ఈ సందర్భంగా మన్నే జీవన్ రెడ్డి రికి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మన్నే జీవన్ రెడ్డి ఎంతోమందికి వైద్య చికిత్సల కోసం, విద్యార్థుల ఫీజుల కోసం ఆర్థిక సాయం అందజేశారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు.వారి విద్యా ప్రగతిని,పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లాలో గిరిజన రైతుల అభివృద్ధికి భారత్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: జిల్లాలో పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ (బి ఆర్ ఎల్ ఎఫ్) ఆధ్వర్యంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి భారత్ లైవ్లిహుడ్ సంస్థ ప్రతినిధులు జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎల్ ఎఫ్ ప్రాజెక్టు అమలుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర లలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం కరకగుడెం మండలాలు ప్రాధాన్యతా మండలాలుగా ఎంపిక చేయబడి, గ్రామీణ గిరిజన ప్రజల జీవనోపాధి, ఉపాధి అవకాశాలు వ్యవసాయాభివృద్ధి దిశగా ఈ సంస్థ కార్యక్రమాలు కొనసాగనున్నాయని ఆయన వివరించారు.

ఈ సంస్థ యొక్క తాత్కాలిక కార్యాలయం భద్రాచలం ఐటిడిఏ (ఐటిడిఏ) కార్యాలయంలో ఏర్పాటు చేయబడిందని, అక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మూడు మండలాలకు బ్లాక్ అధికారులు, అలాగే 24 సీఆర్పీ (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్) నియమించబడతారని ఆయన చెప్పారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంస్థ కార్యకలాపాలు అన్ని శాఖల సమన్వయంతో సాగుతాయి. ముఖ్యంగా ఐటిడిఏ, డి ఆర్ డి ఏ, అటవీ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన మత్స్యశాఖలు తదితర కలిసి పని చేస్తూ, సుమారు 75 వేల ఎకరాల విస్తీర్ణంలో సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అంతేకాకుండా, చిన్న కారు గిరిజన రైతుల అభివృద్ధి కోసం సృజనాత్మక సీడ్ బ్యాంకులు, డెయిరీ ఫార్ములు, పట్టు పరిశ్రమలు సమీకృత వ్యవసాయ యూనిట్లు స్థాపించడం ద్వారా గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ఈ సంస్థ ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నుండి ఆర్థిక సహకారం అందజేయబడుతుందని ఆయన వెల్లడించారు. సంబంధిత విభాగాధికారులు ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, అలాగే మండల వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన శాఖాధికారులు పరస్పర సమన్వయంతో గిరిజన చిన్న సన్నకారు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతుల ఆదాయం పెంపు, పేదరిక నిర్మూలన సుస్థిర జీవనోపాధుల ప్రోత్సాహం ద్వారా జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల దనపు కలెక్టర్ విద్యా చందన, ఏపీవో జనరల్ డేవిడ్ రాజు,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, జిల్లా లేట్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు , భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.